క్లుప్తంగా

సామాజిక స్పృహతోనే సేవాభావం

● మద్దూరి ఫౌండేషన్ చైర్మన్ అశోక్ గౌడ్



శివాజీ యూత్ సభ్యులకు విరాళం అందిస్తున్న అశోక్ గౌడ్

నందిగామ: సామాజికస్పృహతోనే సమాజంలో ప్రతీ ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలని మద్దూరి ఫౌండేషన్ చైర్మన్ అశోక్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని వీర్లపల్లిలో ఏర్పాటు చేయనున్న చత్రపతి శివాజీ విగ్రహానికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని గ్రామస్తులకు ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ సంపాదించే సంపాదనలో ఎంతో కొంత సమాజసేవకు ఉపయోగించాలన్నారు. ఇప్పటికే తమ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను స్వచ్ఛందగా చేపట్టామని గుర్తుచేశారు. గ్రామాలలోని పేద విద్యార్థులను గుర్తించి వారికి కూడా తమ ఫౌండేషన్ ద్వారా స్కాలర్ షిఫ్‌లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అండగా ఉంటా

● పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



చీరలను పంపిణీ చేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్: మీ ఆశీర్వాదం, అభిమానం నాపై ఉంటే మీకు ఎల్లప్పుడు అండగా ఉంటానని పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. పాలమూరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న విష్ణు అన్న రాఖీ రక్ష కార్యక్రమం ఆదివారం మొగిలిగిద్ద, నేరళ్లచెరువు, బూర్గుల గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్నాతి శ్రీనివాస్, ఆకులప్రదీప్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, రఘుగౌడ్, భరత్, హరీశ్, యాదయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

యజ్ఞ, యాగాలతో సమాజంలో శాంతి

యజ్ఞబ్రహ్మ ఆచార్య విశ్వశ్రా



యజ్ఞం చేస్తున్న స్థానికులు

కొందుర్గు: యజ్ఞ, యాగాలతో సమాజంలో శాంతి చేకూరుతుందని జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్య సమాజంలో ఆదివారం శ్రావణ యజ్ఞం ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించే యజ్ఞాన్ని యజ్ఞబ్రహ్మ ఆచార్య విశ్వశ్రా ఆర్య ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యజ్ఞ, యాగాలతో సమాజంలో మంచిని నెలకొల్పవచ్చన్నారు. యజ్ఞం చేయడం వల్ల వాతావరణంలో సమతుల్యం ఏర్పడుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆకారపు సుమతమ్మ, యాదగిరి దంపతులు అన్నదారం చేశారు. మచ్చ సుధాకర్‌రావు, శ్రీనివాసు, నర్సింగ్‌రావు, చిన్నయ్య, బాలబ్రహ్మాచారి పాల్గొన్నారు.

జవాన్ శేఖర్‌కు నివాళి



శేఖర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

షాద్‌నగర్‌రూరల్: వీరజవాన్ శేఖర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని బీఆర్‌ఎస్ యువనాయకుడు మురళీయాదవ్ అన్నారు. లడ్డాఖ్‌లో ఆర్మీవాహనం లోయలో పడిన ఘటనలో ఆదివారం వీరమరణం పొందిన జవాన్ శేఖర్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకులు పట్టణ ముఖ్యకూడలిలో ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్మీజవాన్ శేఖర్ అకాల మృతి బాధాకరమని అన్నారు. శేఖర్ మరణ వార్త కలచి వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కొందూటినరేందర్, వైస్‌చైర్మెన్ ఎంఎస్ నటరాజ్, నాయకులు మన్నెనారాయణయాదవ్, లక్ష్మణ్‌నాయక్, వెంకట్‌రాంరెడ్డి, కిషోర్, సాయిప్రసాద్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చేవెళ్లలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



షాబాద్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మధుసూదన్‌రెడ్డి

రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

జిల్లాలోని కాంగ్రెస్ ప్రధాన క్యార్యాలయాల్లో గ్రామాల్లో ఆదివారం ప్రజాప్రతినిధులు, నాయకులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

షాద్‌నగర్: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ యాదయ్య యాదవ్, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, శ్రీనివాస్, పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో.. భారతరత్న, దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు తమ వంతు కృషి చేస్తామని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. షాబాద్ కాంగ్రెస్ మండల కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. కాంగ్రెస్ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, జయమ్మ పాల్గొన్నారు.



మొయినాబాద్‌రూరల్: హిమాయత్‌నగర్ చౌరస్తాలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళి

ట్రాఫిక్ ఇక్కట్లు

- నాలుగు లేన్ల రహదారిగా మారినా తప్పని ఇబ్బందులు
- రోడ్డుపైనే వాహనాల పార్కింగ్
- నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్



రోడ్డుపైనే వాహనాల పార్కింగ్



నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్

యాచారం: మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువైంది. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కృషితో మూడేళ్ల కింద సాగర్‌రోడ్డు విస్తరణలో భాగంగా యాచారం మండల కేంద్రంలో డివైడర్‌తో పాటు నాలుగు లైనల రహదారిగా మారింది. రోడ్డు విస్తరణతో ఇక మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఉండదని అంతా భావించారు. కొన్నాళ్ల పాటు ట్రాఫిక్ సమస్య లేదు.. ప్రస్తుతం మళ్లీ పాత పద్ధతే కొనసాగుతోంది. రెండు, మూడేళ్ల కాలంలో యాచారం మండల కేంద్రం వ్యాపారపరంగా ఎంతో అభివృద్ధి చెందింది. వ్యాపారులు పెద్ద, పెద్ద బంగ్లాలు నిర్మించడంతో పాటు హోటళ్లు, బట్టల దుకాణాలు, హర్డ్‌వేరు తదితర వ్యాపార సంస్థలు పుట్టుకొచ్చాయి. దీంతో మళ్లీ ట్రాఫిక్ సమస్య మొదటి కొచ్చింది. కార్లు, బైకులను రోడ్డుపైనే నిలుపుతున్నారు. సాగర్‌రోడ్డుపై నిత్యం వేలాది వాహనాల రాకపోకలు సాగిస్తాయి. అంబేడ్కర్ చౌరస్తా నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు వరకు రోడ్డుకు ఇరువైపులా వాహనాలను రోడ్డుపైనే నిలుపుతున్నారు.

అంబేడ్కర్ చౌరస్తా వద్దే బస్‌స్టాప్..

సాగర్‌రోడ్డుపై యాచారం మండల కేంద్రంలో ఆర్టీసీ బస్‌స్టాప్ ఉన్నప్పటికీ ఆర్టీసీ డ్రైవర్లు అంబేడ్కర్ చౌరస్తా వద్దనే బస్సులు నిలిపి ప్రయాణికులను ఎక్కించుకుంటూ..దించుతున్నారు. చౌరస్తాకు ఇరువైపులా దుకాణాలు ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యకు తోడు ఆర్టీసీ బస్సులు నిలపడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది. రూ. 25 లక్షల నిధులతో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారింది. బస్టాండ్‌లోకి బస్సులు వెళ్లి, వచ్చేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకుంటే తప్ప ప్రయాణికుల ఇబ్బందులు తప్పవు. ఆ దిశగా అధికారులు కృషి చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. యాచారం మండల కేంద్రంలో 20 ఏళ్ల కింద ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించారు. ఆ రోజుల్లో బస్టాండ్‌కు సమీపంలో ఇంటి నిర్మాణాలు జరగలేదు. ప్రస్తుతం బస్టాండ్ సమీపం, చుట్టు పక్కల ఇంటి నిర్మాణాలు, వ్యాపార దుకాణాలు వెలిశాయి. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌ను వాడుకలోకి తీసుకురావాలి. అలాగే, పోలీస్ అధికారులు, గ్రామ పంచాయతీ రోడ్డుపై అక్రమ నిర్మాణాలను తొలగించి, వాహనాలను రోడ్డుపైన పార్కింగ్ చేయకుండా చూడాలి.

అక్రమ నిర్మాణాలు తొలగిస్తాం



మండల కేంద్రంలో రోడ్డుపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం. వాహనాలు రోడ్డుపైన ఆపకుండా పోలీసులు కృషి చేయాలి. ఆర్టీసీ అధికారులను కలిసి బస్టాండ్‌ను వాడుకలోకి తెచ్చేలా కృషి చేస్తా. చిరు వ్యాపారులు కూడా రోడ్డుపై ఉండకుండా చూడాలి.

– ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్, యాచారం

ఎక్స్‌ప్రెస్ రైలును సద్వినియోగం చేసుకోండి

● సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యుడు డాక్టర్ చంద్రశేఖర్



చైన్నైఎగ్మోర్ రైలుకు స్వాగతం పలుకుతున్న పట్టణ వాసులు

షాద్‌నగర్‌రూరల్: షాద్‌నగర్ మీదుగా వెళుతున్న చెన్నైఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైలును పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యుడు డాక్టర్‌చంద్రశేఖర్ అన్నారు. చైన్నైఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైలును షాద్‌నగర్‌లో నిలపాలని ప్రయాణికుల కోరిక మేరకు రైల్వే ఉన్నతాధికారులు ఆదివారం ఈ రైలును నిలిపారు. ఇక్కడ రైలు స్టాప్‌నకు అనుమతులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌యూసీసీ సభ్యులు చైన్నై ఎగ్మోర్ రైలుకు స్వాగతం పలికారు. రైలుకు అరటి ఆకులు, మామిడి తోరణాలతో ముస్తాబుచేసి కొబ్బరికాయలు కొట్టారు. రైలు డ్రైవర్లకు మిఠాయిలు తినిపించారు. అనంతరం సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యులు డాక్టర్‌చంద్రశేఖర్, దిడ్డిగోపాల్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఎంపీ మన్నెశ్రీనివాస్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కృషితో చెన్నైఎగ్మోర్ రైలు పట్టణంలో నిలిపేందుకు అనుమతులు లభించాయన్నారు. షాద్‌నగర్ స్టాపునకు సహకరించిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు పట్టణ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలను తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, రవింద్రనాథ్‌గుప్తా, సురేందర్‌రెడ్డి, నర్సింలుయాదవ్, పాండు, హరిభూషణ్, రంగన్నగౌడ్, గంగాధర్, మహేందర్, విష్ణు, ధరణీధర్, ఫణీందర్, నవీన్, గణేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు, గౌరవం



కడ్తాల్: మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

కడ్తాల్: సమాజ సేవతోనే గుర్తింపు, గౌరవం లభిస్తాయని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీ చైర్ పర్సన్ అనితారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ జన్మదినం పురస్కరించుకుని, మండల కేంద్రంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జెడ్పీ చైర్ పర్సన్ అనితారెడ్డితో కలిసి జెడ్పీటీసీ మొక్కలు మొక్కలు నాటి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి వేలాదిమందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్, అనితారెడ్డి మాట్లాడుతూ.. రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దశరథ్‌నాయక్ పేదలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కరోనా కష్టకాలంలో వేలాది మందికి నిత్యావసర సరుకులతో పాటు, వైద్య సేవలను అందించి పేద ప్రజలకు అండగా నిలిచారని ఆయన సేవలను ప్రశంసించారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోలీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్‌లు ఈట గణేశ్, బాలాజీసింగ్, జెడ్పీటీసీలు విజితారెడ్డి, అనురాధ పత్యానాయక్, తన్వీరాజ్, విశాలరెడ్డి, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్త, వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు బంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహరెడ్డి, తులసీరాంనాయక్, ఎంపీటీసీలు లచ్చిరాంనాయక్, గోపాల్, ,మంజుల చంద్రమౌళి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్ తదితరులున్నారు.

సీడబ్ల్యూసీలో స్థానం కల్పించడంపై హర్షం


పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ)లో ప్రత్యేక ఆహ్వానితుడిగా, పార్టీ అధిష్టానం స్థానం కల్పించడం హర్షణీయమని, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి పార్టీ అధిష్టానం గుర్తిస్తుందన్నారు. ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, కల్వకుర్తి శాసనసభ్యుడిగా, మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీగా, ఏఐసీసీ కార్యదర్శిగా, మహబూబ్‌నగర్ పార్ల మెంట్ ఇన్‌చార్జిగా పార్టీ ఏ బాధ్యతలు అప్ప గించిన, పార్టీకి విధేయుడిగా ఉంటూ సమర్థవంతంగా పార్టీ అభివృద్ధికి వంశీచంద్‌రెడ్డి కృషి చేశారని అన్నారు. పార్టీలో ఉన్నత బాధ్యతలు అప్పగించడం పట్ల, కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తరపున పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలపడంతో పాటు, వంశీచంద్‌రెడ్డికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

పోచమ్మతల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం రూరల్: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పోచమ్మతల్లికి తన స్వగ్రామం ఎల్మినేడులో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. సీఎం కేసీఆర్ నేడు ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా ప్రకటించడం, మొదటి జాబితాలో ఆయన పేరు రావడంతో ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఆయనతో పాటు న్సిపాలిటీ వైస్ చైర్మన్ యాదగిరి, యాచారం మాజీ జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, నిట్టు జగదీష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి

మంత్రి, ఎంపీని కలిసిన చేవెళ్ల బీఆర్‌ఎస్ నాయకులు



మంత్రి సబితారెడ్డితో చేవెళ్ల బీఆర్‌ఎస్ నాయకులు

చేవెళ్ల: గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని చేవెళ్ల బీఆర్‌ఎస్ నాయకులు మంత్రి సబితారెడ్డి, చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని వారి నివాసాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గ్రామాల్లోని సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. వాటి అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి వారు సానుకులంగా స్పందించారన్నారు. ఈ నెల 28వ మల్లారెడ్డిగూడలో సర్పంచ్ మోహన్‌రెడ్డి నూతనంగా నిర్మింపజేసిన గ్రామ పంచాయతీ భవనం, సీసీ రోడ్డు, అంగన్‌వాడీ భవనాల ప్రారంభోత్సవాలకు మంత్రి, ఎంపీలను ఆహ్వానించినట్లు సర్పంచ్ మోహన్‌రెడ్డి తెలిపారు. వైస్ ఎంపీపీ శివప్రసాద్, ఊరేళ్ల సర్పంచ్ జహంగీర్, సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్టారెడ్డి, శేరి పెంటారెడ్డి, జంగారెడ్డి, వితలయ్య పాల్గొన్నారు.

మండలాన్ని సాధించి తీరుతాం

వైస్ ఎంపీపీ శ్రీనివాసురెడ్డి



దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

తలకొండపల్లి: మండలంలోని గట్టుఇప్పలపల్లిలో గత 49వ రోజులుగా దీక్షలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడంలేదని వైస్ ఎంపీపీ శ్రీనివాసురెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం వైస్ ఎంపీపీ శ్రీనివాసురెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. మండల ఏర్పాటుకు కావాల్సిన వనరులు, సదుపాయాలు అన్ని ఉన్నా మండలం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల్లో చిత్తశుద్ధి లోపించడం కారణంగానే మండలం ఏర్పాటు కావడం లేదని ఆరోపించారు. మండలం కావాలని ఇటీవల సర్పంచ్, ఉప సర్పంచ్‌లతో పాటు, వార్డు సభ్యులందరు మూకుమ్మడిగా రాజీనామాలు చేసినా ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదని వాపోయారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగమ్మ, మైసయ్య, దామోదర్, డేవిడ్, కృష్ణాజీ, ఎల్లోజి, సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య, చెన్నయ్య, ముత్యాలు, లింగయ్య, రేణురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఘనంగా నాభిశిలా పునఃప్రతిష్ఠ ఉత్సవాలు



పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: రాయపోల్‌లో నాభిశిలా పునఃప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు ఎంతో ఉత్సాహంగా ప్రజలు జరుపుకొంటున్నారు. మూడు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తుండటంతో గ్రామమంతా జనాలతో సందడిగా మారింది. ప్రతి ఇల్లు ఆడబిడ్డలతో, బంధువులతో కళకళలాడుతుంది. ఉత్సవాల్లో పాల్గొనేందుకు వివిధ రాజకీయ పక్షాల నేతలు, ప్రజాప్రతినిధులు గ్రామానికి వస్తున్నారు. ఆదివారం మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు గ్రామానికి తరలివచ్చి బొడ్రాయిని దర్శించుకున్నారు. కార్యక్రమం సర్పంచ్ బల్వంత్‌రెడ్డి, ఎంపీటీసీలు జ్యోతి, శ్రీశైలం, మాజీ సర్పంచ్ అశోక్‌గౌడ్, వివిధ రాజకీయ పక్షాల నేతలు ఉత్సవాల్లో పాల్గొంటున్నారు.

గృహలక్ష్మి సాయం అందించండి

వికారాబాద్ అర్బన్: ప్రభుత్వమే 2007లో పేదలకు 60 గజాల ఇంటి స్థలాలు ఇచ్చింది. ఇప్పుడు ఆ స్థలాలకు గృహలక్ష్మి పథకం వర్తించకపోవడంతో పేదలు లబోదిబోమంటున్నారు. మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, రామయ్యగూడ మధ్యలో ఉన్న ప్రభుత్వ భూమిలో అప్పటి సబ్ కలెక్టర్ ముత్యాల రాజు పేదలకు 60 గజాల చొప్పున పంపిణీ చేశారు. రాజీవ్ గృహకల్పలో ఇళ్లు దక్కలేని చాలామంది పేదలకు ఆయన ఈ ఖాళీ ఇంటి స్థలాలను కేటాయించారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ ఖాళీ స్థలంలో కొంత మంది అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. కొందరు ఎలాంటి నిర్మాణాలు చేయలేదు. నిర్మాణాలు చేసిన వాటికి మున్సిపల్ అధికారులు ఇంటి నంబర్లు సైతం కేటాయించారు. ఆ ఇళ్లకు విద్యుత్ మీటర్లు కూడా ఇచ్చారు. ప్రతి ఏటా మున్సిపల్ అధికారులు ఇంటిపన్ను కూడా వసూల్ చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా, అక్కడ ఖాళీ స్థలం ఉన్న మిగతా లబ్ధిదారులు ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోగా.. అధికారులు కొత్త విషయాన్ని వెలుగులోకి తీసుకొస్తున్నారు. క్షేత్రస్థాయి విచారణకు వస్తున్న అధికారులు, ఈ ఖాళీ స్థలాలపై కోర్టు కేసు ఉందని, ఈ స్థలం చూపించి దరఖాస్తు చేసుకున్న వారికి గృహలక్ష్మి మంజూరు కాదని నేరుగా చెప్పేస్తున్నారు. దీంతో సుమారు 100 మంది లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు. కోర్టు కేసు ఉంటే ఇప్పటికే అక్కడ ఇళ్లు నిర్మించుకున్న వారికి మున్సిపల్ అనుమతులు ఎలా ఇచ్చారని, విద్యుత్ కనక్షన్ ఎలా ఇచ్చారని మిగతా లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. మిగతావారి మాదిరిగానే తమకు కూడా అక్కడ నివాసం ఏర్పాటు చేసుకునేందుకు గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని కోరుతున్నారు. కేసుల పేరుతో ఇవ్వకుంటే సుమారు 100 పేద కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని వాపోతున్నారు.